🌐 : www.aknu.edu.in
✉ : nannayavani@aknu.edu.in
▶ : nannayanewstv
f : Adikavi Nannaya University
☏ : 9701293231

వాయువ్య ద్వారము
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ADIKAVI NANNAYA UNIVERSITY
For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్
Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified


గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా. తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ


పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 18 | 29-01-2024 | పుటలు : 4








# నన్నయలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

**26.01.24 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య కె. పద్మరాజు హాజరై డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వీసీ పద్మరాజు జాతీయ జెండాను ఎగురవేసి ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., స్పోర్ట్స్ మరియు విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశభక్తి అంటే ఎవరి పనిని వారు త్రికరణశుద్ధిగా నిర్వహించడమే దేశభక్తి అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్య, ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాలతో పాటు విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాధాన్యతను, రాజ్యాంగ ఆవిర్భావ విషయాలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను పూర్తిగా అందుకోవాలని, విధులను, బాధ్యతలను గుర్తెరిగి ఉత్తమ పౌరులుగా యుతవరం ముందుకు సాగాలని సూచించారు. త్వరలో విశ్వవిద్యాలయంలో ఎన్.సి.సి. యూనిట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులంతా ఎన్.సి.సి. లో చేరాలని దేశంపట్ల, విశ్వవిద్యాలయం పట్ల బాధ్యతగా మెలగాలని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. దేశాభివృద్ధికి పాటుపడిన నాయకులను, సంఘసంస్కర్తల జీవితాలను గురించి నేటితరం యువత తెలుసుకోవాలని వారి మార్గంలో పయనించాలని చెప్పారు. తరువాత యూనివర్సిటీ ఎస్టేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ బొమ్మన సత్యనారాయణను విశ్వవిద్యాలయ అధికారులు సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ముప్పై






మూడున్నర సంవత్సరాలు భారత సైన్యంలో పని చేసానని, తన అనుభవాన్ని విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఉపయోగిస్తానని అన్నారు. తనను సన్మానించడం భారత సేనను సత్కరించినట్లు భావిస్తున్నానని అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. యువత దేశభక్తిని పెంచుకొని దేశానికి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. దీనిలో విద్యార్థుల దేశభక్తి గీతాలాపనలు,కూచిపూడి డిప్లొమా కోర్సు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎన్.ఎస్.ఎస్. మరియు స్పోర్ట్స్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను వీసీ, రిజిస్ట్రార్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లక్ష్మీపార్వతికి డాక్టర్ ఆఫ్ లెటర్స్ అవార్డు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో డా.నందమూరి లక్ష్మీపార్వతి డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) డిగ్రీ ని పూర్తి చేసి వీసీ ఆచార్య కె.పద్మరాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్ పర్సన్ డా.నందమూరి లక్ష్మీపార్వతికి తెలుగులో డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు. "ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజానేతల జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారని అన్నారు. తెలుగులో నిష్ణాతులైన ఆచార్య బృందంచే వైవా నిర్వహించడం జరిగిందన్నారు. విద్య, పరిశోధనలకు వయస్సుతో సంబంధంలేదని నిరూపిస్తూ డి.లిట్ ను పూర్తి చేసారని ప్రశంసించారు. డి.లిట్ అవార్డు అందుకున్న డా.లక్ష్మీపార్వతికి రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా డా.నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజా నేతల జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన అనే అంశంపై థీసెస్ సమర్పించి డి.లిట్ అవార్డును అందుకోవడం చాలా ఆనందంగా



ఉందన్నారు. నిత్యవిద్యార్థులుగా ఉంటూ పుస్తకాలు చదవడం ద్వారా ప్రశాంతంగా జీవించవచ్చునని తెలియజేసారు. విద్య, పరిశోధనలపై ఉన్న ఆసక్తితో పీజీ, పిహెచ్.డి లు పూర్తి చేసానని, ఈ వయస్సులో కూడా పరిశోధనలపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో డాక్టర్ ఆఫ్ లెటర్స్ అవార్డును అందుకున్నానని తెలియజేసారు. తాను వ్రాసిన పుస్తకాలకు గౌరవ డాక్టరేట్ వచ్చే అవకాశం ఉన్నా కష్టపడి డి.లిట్ పూర్తి చేసానని అన్నారు. విద్యార్థులంతా విద్య, పరిశోధనలలో రాణించాలని సూచించారు. తనను ప్రోత్సహించి అవకాశం కల్పించిన సీఎం జగన్మోహనరెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సెక్రటరీ జె.శ్యామలరావు, యాప్సీ చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, నన్నయ వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా.కె.రమణేశ్వరి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## స్నాతకోత్సవం

స్నాతకమనే సంస్కృత పదానికి వివాహానికి ముందు బ్రహ్మచారిచేసుకొను వ్రతమని, స్నాతకుడు అనే పదానికి స్నానశీలవ్రతుడని నిఘంటువులిచ్చిన అర్థాలు.

నాలుగు పురుషార్థాల్లో బ్రహ్మచర్యాశ్రమంవిడిచి గృహస్థాశ్రమస్వీకారసందర్భం స్నాతకం.విద్యాయోగ్యతలను పొంది కర్తవ్య నిర్వహణలోకి ప్రవేశించడానికి వెళ్లే సందర్భమే స్నాతకోత్సవం.

స్నాతకమంటే బ్యాచిలర్ డిగ్రీ. పట్టభద్రులు అని. మాస్టర్స్ డిగ్రీ పరమపట్టభద్రులు అని. స్నాతకోత్తర శిక్షణ డిగ్రీ తర్వాత ట్రైనింగ్ కోర్సులు.స్నాతకోత్తర పరిశోధనలు పిహెచ్.డి.డిగ్రీలవంటివి.

స్నాతకోత్సవ విశేషం గురించి తైత్తిరీయోపనిషత్తులోని శిక్షావల్లి ం తననుతాను తెలుసుకోవటంవల్ల అజ్ఞానం నశిస్తుందని, అలాతెలుసు కోవటం హఠాత్తుగా జరిగేది కాదని, శాస్త్రోపదేశం జరగాలని, ఆ సాధనలో ఎన్నో ఆటంకాలను అధిగమించి సాధకుడు జ్ఞానమార్గాన్ని పొందాలని తెలియజేసింది.

చదువు ముగించి ఇంటికి తిరిగి వెళుతున్న విద్యార్థి పొందే అర్హత మార్గమే స్నాతకం. అతడు పొందే యోగ్యత వల్ల శిష్యునికి, ఆచార్యునికి కూడా కీర్తి కలగాలని ఉపదేశించింది. విద్యార్థి స్నాతకుడై ఇంటికి వెళ్లే సమయంలో అతని కర్తవ్యాలను ఆచార్యుడు "సత్యం వద! ధర్మం చర! స్వాధ్యాయాన్మా ప్రమద!సత్యాన్న ప్రమదితవ్యం! ధర్మాన్న ప్రమదితవ్యం!" ఎల్లప్పుడూ సత్యాన్నే పలకాలని, ధర్మాన్నే ఆచరించాలని, స్వీయ అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, సత్య ధర్మ మార్గాలను వదల వద్దని, శుభాలను శ్రేయస్సును కలిగించే పనులను చేయటంలో నిర్లక్ష్యం చేయవద్దనిబోధిస్తాడు. మాతృదేవోభవ!

పితృదేవోభవ!ఆచార్యదేవోభవ!

అతిథి దేవోభవ! తల్లిని,తండ్రిని, ఆచార్యుని, అతిథిని దైవంగా భావించాలని,నిందలను పొందే పనులనువిడిచి మంచిపనులనే చేయాలని ప్రబోధిస్తాడు.

స్నాతకుడైన విద్యార్థి సత్కర్మలతో, సద్భావనలతో ఎలా జీవించాలో చెబుతూ పవిత్రమైన హృదయంతో, వివేకంతో, ధర్మకార్యాలతో, నిరంతరం చైతన్యవంతమైన దినచర్యతో, ఆత్మరక్షణ చేసుకుంటూ, ధర్మబద్ధమైన సంపాదనతో వృద్ధి పొందాలని శిక్షావల్లి సూచించింది.

విద్యార్థి సంపాదించుకున్న చదువుల సారాంశం "తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై!" దివ్యమైన మా చదువులు వెలుగొందాలని,గురు శిష్యులు పరస్పరం ద్వేషంలేకుండా శాంతిని పొందాలని ఆ ఉపనిషత్తులోనే బ్రహ్మానందవల్లి తెలియజేసింది.

విద్యార్థులు అన్ని వైపుల నుండి జ్ఞాన తేజాల్ని ఆహ్వానించాలి( *let the Nobel thoughts come to us from every sides*) శక్తిమంతుడు కావాలి. మహోన్నతమైన చదువులు సన్మార్గంలో నడిపించాలి. స్నాతకోత్సవం విద్యార్థుల జీవితాల్లో ప్రగతి దీపోత్సవం కావాలి.సమాజ శ్రేయస్సును కోరే వ్యక్తులుగా దేశాభివృద్ధికి వెన్నెముక కావాలి.

సర్వేపి సుఖినస్సంతు!

(జనవరి 31విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం)

# యువ సాధికారత వర్క్ షాప్‌కు స్పందన



జ్యోతిప్రజ్వన చేసి వర్క్ షాప్ ను ప్రారంభిస్తున్న వీసీ

"ఆంధ్రప్రదేశ్ లో సోషల్ ఇంజనీరింగ్ మరియు యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్" "ఆంధ్రప్రదేశ్‌లో యువ సాధికారత మరియు ఉపాధి" అనే అంశంపై ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన వర్క్ షాప్ కు విశేష స్పందన వచ్చింది. విశ్వవిద్యాలయ ప్రాంగణాల అధ్యాపకులతో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ జ్యోతిప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. దీనిలో భాగంగా ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్స్ విజయవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలియజేసారు. కరిక్యులమ్ లో 30 శాతం స్కిల్స్ ప్రోగ్రామ్స్ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సోషల్ ఇంజనీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్, ఆంధ్రప్రదేశ్ లో యువ సాధికారత మరియు ఉపాధి అనే అంశాలపై చక్కని ఉపన్యాసానందిస్తారని తెలియజేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై త్వరలో నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ వర్క్ షాప్ లో "యువ సాధికారత మరియు ఉపాధి" అనే అంశంపై జేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ – xime బెంగళూరు ప్రొఫెసర్ ఎన్.ఎం.కె. భట్ట మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో సహకారాన్ని అందిస్తుందని తెలియజేసారు. ఇంటర్న్ షిప్ లతో యువతను నైపుణ్యాల వైపు నడిపిస్తున్నారని ఎంప్లాయిబిలిటీ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటివి అందిస్తున్నారని అన్నారు. మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలతో ప్రభుత్వ అవగాహన ఒప్పందం కుదుర్చుకొని యువతకు నాణ్యమైన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందని తెలియజేసారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ లోకానందరెడ్డి ఐరాల "సోషల్ ఇంజనీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్" అంశంపై ఉపన్యసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఐదేళ్ళ కాలంలో చేసిన ప్రగతి కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి లను సమన్వయం చేసుకుంటూ సుపరిపాలన అందిస్తుందని తెలియజేసారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధించిన విజయాలను దేశ పరిస్థితులను గణంకాలతో వివరించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ లోని సోషల్ ఇంజనీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్ పై క్షుణంగా వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఉన్నత విద్యకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని, పరిశీలనాత్మకంగా వివరించిన రిసోర్స్ పర్సన్స్ ను అభినందించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీరమేష్, కో కన్వీనర్ డా.పి.ఉమామహేశ్వరి దేవి, డా.ఎన్.ఉదయభాస్కర్, డా.సుజాత తదితరులు పాల్గొన్నారు.




వర్క్ షాప్ లో మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ లోకానందరెడ్డి

## అనూర్ కాలేజెస్ మేనేజ్మెంట్
# అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫ్లేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ సభ్యులు సమావేశమై ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏ. ఐ. సి. టి. ఈ) న్యూఢిల్లీ వారి పరిధిలోకి బి.బి.ఏ, బి.సి.ఏ, బి.హెచ్.ఎం డిగ్రీ కోర్సులను తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫిలేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో డిగ్రీ కాలేజీల మనుగడ చాలా ప్రశ్నార్థకమని, అలాగే యూనివర్సిటీలు వాటి సార్వభౌమ అధికారాన్ని కూడా కోల్పోతాయని అందువలన అన్ని యూనివర్సిటీల ఉపకులపతులు మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ (ఏ.పీ.ఎస్.సి.హెచ్. ఈ) ఛైర్మన్ వారు చొరవ తీసుకొని బి.బి.ఏ, బి.సి.ఏ, బి.హెచ్.ఎం డిగ్రీ కోర్సులను ఏ.ఐ.సి.టి. పరిధిలోకి రానివ్వకుండా చూడాలని ఒక మెమొరండంని తయారుచేసి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజుకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫిలేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ సభ్యులు గంధం నారాయణ రావు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈఫ్లేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు కే.వీ.ఆర్.ఎన్. నరసింహారావు, మల్లిడి అనంతరెడ్డి,సాంబశివరావు, గంగిరెడ్డి, సత్యనారాయణ, గణేష్ చౌదరి, బర్ల సత్యనారాయణ, వివిధ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్లు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక ఉత్సవాలు



ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరిగే జాతీయస్థాయి గిరిజన సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ కె.పద్మరాజు మరియు రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రొఫెసర్ విజయనిర్మల, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మల్లిభాస్కర్,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి ఆదివాసి గిరిజన కళాకారులచే గిరిజన సాంస్కృతి ఉత్సవాలను రెండు రోజులు పాటు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లోని ఎన్టీఆర్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నామని అక్కులప్ప తెలిపారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు పీడిక రాజన్నదొర, గిరిజన ఎమ్మెల్యేలు మరియు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మరియు జక్కంపూడి విజయలక్ష్మి వైఎస్ఆర్సీపీ సీ సీజీసీ మెంబర్ తో పాటు విశ్వవిద్యాలయం వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థిని విద్యార్థులు గిరిజన కళాకారులు పాల్గొంటారని, తెలియజేసారు.రాజానగరం, రాజమండ్రి ప్రజలు ఈ రెండు రోజులపాటు జరిగే గిరిజన సంస్కృతి ఉత్సవాలను గిరిజన సంప్రదాయ,సంస్కృతులు వైవిధ్యాలను వీక్షించి ఆనందించాలని కోరారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణు నాయక్, రాజ్ కుమార్ రెడ్డి, డా.దొర,జాన్ వెస్లీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు



## ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్ డా. ఏ.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగి ఉందని, భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటామని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైబర్, ఆప్టికల్ సెన్సార్‌లపై సెమినార్

ఫైబర్, ఆప్టికల్ సెన్సార్‌లు మరియు దాని అప్లికేషన్‌లపై సెమినార్ నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఈసీఈ, ఈఐఈ డిపార్ట్‌మెంట్ రెండింటికి చెందిన కోర్స్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్ డా.పి. వెంకటేశ్వరరావు మార్గదర్శకత్వంలో జరిగింది. దీనికి రిసోర్స్ పర్సన్ డా.లాలం నాగేశ్వరరావు
ఫైబర్ ఆప్టిక్ సెన్సార్లు, రసాయన వాయువుల అభివృద్ధి మరియు స్ట్రక్చరల్ హెల్త్ మానిటరింగ్ అప్లికేషన్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఫైబర్ ఆప్టిక్స్ రైల్వే ట్రాక్ యొక్క ప్రధాన సూత్రాల గురించి బోధించారు. సెన్సార్లు మరియు ఆప్టికల్ ఫైబర్ మధ్య కొన్ని వ్యత్యాసాలను పేర్కొన్నారు. అలాగే భోపాల్ గ్యాస్



లీకేజీని ఉదాహరణగా తెలియజేశారు. సెమినార్ విజయవంతంగా పూర్తయిన తర్వాత నగేష్ లాలమ్ ను విద్యార్థులు సెమినార్ గురించి ప్రశ్నలు మరియు ఇతర సందేహాలను అడిగారు.



కంటికి రూపం!ఇంటికి దీపం!!
మమతకు అపురూపం.
నిండుగుండెకు ఆడపిల్లే మణిదీపం!!

జనవరి 24
జాతీయ బాలికా
దినోత్సవ శుభాకాంక్షలు!!
- నన్నయవాణి

# జాతీయ బాలికా దినోత్సవం



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 దత్తత గ్రామమైన తూర్పు గోనగూడెం మున్సిపల్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు బి.వైష్ణవి, ఎం.కావ్యశ్రీ, తృతీయ బి.టెక్ సిఎస్ఇకి చెందిన పి.కీర్తన ఆరోగ్యం, పోషకాహారం, విద్య మరియు బాలికల హక్కుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఈ., ఈ.సి.ఈ. విభాగాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. మున్సిపల్ స్కూల్ హెచ్.ఎం పద్మజారాణి, టీచర్ మంగతాయారు, ఎన్.ఎస్.స్. పీఓ డా.ఎం.ఎం.శిరీష, డా.డి.అప్పలరాజు మరియు యూనిట్ 2 వాలంటీర్ల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. శిరీష ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతించిన వీసీ ఆచార్య కె. పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ మరియు విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ డా.పి.వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు.



## గూడెం క్యాంపస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్ తాడేపల్లిగూడెంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఐక్యంగా దేశ సార్వభౌమత్వాన్ని గౌరవించేలా దేశభక్తి ఉత్సవంతో వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల దేశభక్తి గీతాలు మరియు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలతో కార్యక్రమం ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన మధ్య త్రివర్ణ పతాకాన్ని భారత జెండాను క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.అశోక్ ఆవిష్కరించారు.ఐక్యత మరియు పురోగతి సూత్రాలకు విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతకు ప్రతీక. ఆచార్య అశోక్ తన ప్రసంగంలో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసారు. దేశం కోసం బాధ్యతాయుతమైన, జ్ఞానోదయం కలిగిన పౌరులను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం పాత్రను ప్రతిబింబించారు. భవిష్యత్తును రూపొందించడంలో విద్య ప్రాముఖ్యతను, సమాజానికి సానుకూలంగా దోహదపడేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

# గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసే వేదిక ఆడుదాంఆంధ్ర పోటీలు



శారీరక,మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి.ప్రతి ఒక్కరూ రోజువారి జీవితాలలో క్రీడలకు పట్ల ప్రాధాన్యత కల్పించుకోవాలి. పలు క్రీడలాడి క్రీడాకారులను ఉత్తేజపరిచిన ప్రముఖులు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్,వి.సి ఆచార్య కె.పద్మరాజు,ఎమ్మెల్యే రాజా,ఆర్.డి.వో చైత్రవర్షిణి యువతలో క్రీడాసక్తిని పెంపొందించి,క్రీడా నైపుణ్యాలను గుర్తించాలనే ప్రధాన లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర పోటీలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం నాడు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణం నందు నియోజకవర్గస్థాయి ఆంధ్ర పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తేజ భరత్,ఆర్డీవో చైత్ర వర్షిణి,యూనివర్సిటీ వి.సీ ఆచార్య కె.పద్మరాజు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. ముందుగా జాతీయగీతం ఆలపించి,బెలూన్స్ గాలిలోకి వదిలి నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వము ఆలోచించని విధంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను ప్రపంచాన్ని చాటి చెప్పాలని సదుద్దేశంతో ఆడుదాం ఆంధ్ర పోటీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు గ్రామీణ క్రీడలైన కబాడ్డీ,క్రికెట్,బ్యాడ్మింటన్,వాలీబాల్,ఖోఖోవంటి క్రీడలలో అటు మహిళలను,ఇటు పురుషులను భాగస్వామ్యం చేస్తూ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీలు సచివాలయ స్థాయి నుండి

## ప్రారంభమైన నియోజకవర్గ స్థాయి ఆంధ్ర పోటీలు

ప్రారంభమై మండల స్థాయి,నియోజవర్గ స్థాయి,జిల్లాస్థాయి,రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెలుగా నిర్వహించి క్రీడా ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందన్నారు. శారీరిక,మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ తమ రోజువారి జీవితాలలో క్రీడలకు ప్రాధాన్యత కల్పించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.సచివాలయం స్థాయి నుండి నియోజకవర్గ స్థాయికి చేరుకున్న ప్రతి క్రీడాకారులకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత మాట్లాడుతూ ఈ ఆడదాం ఆంధ్ర పోటీలలో ప్రతిభ కనబరిచిన ప్రతి క్రీడాకారుడు యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ ఉత్తమ ప్రతిభను చాటాలన్నారు.విసి నన్నయ యూనివర్సిటీ విసీ కె.పద్మరాజు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి ఆడదాం ఆంధ్ర పోటీలకు నన్నయ యూనివర్సిటీ వేదికవడం ఎంతో సంతోషంగా ఉందని పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.జీవితంలో గెలుపు,ఓటములు సహజమేనని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చైత్ర వర్షిని,ఎమ్మార్వో పవన్ కుమార్, ఎండిఓ సుబ్రమణ్యం,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందారపు వీర్రాజు,ప్రగాడ చక్రి, నాగవరపు త్రిమూర్తులు,ఆకుల శ్రీను పాల్గొన్నారు.



# యువ ఓటర్లలో ఓటు హక్కుపై అవగాహన తప్పనిసరి




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడలో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని రాజనీతి, ప్రజాపరిపాలన విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.నానిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు అని అన్నారు. , మరియు అత్యధిక యువజన జనాభా ఉన్న భారతదేశంలో రాబోయే రోజుల్లో జరగబోయే సాధారణ ఎన్నికలు చాలా ముఖ్యమైనవిగా మారాయి. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, దేశ గమనాన్ని మార్చేందుకు, వారిని సన్మార్గంలో నడిపించేందుకు, ముఖ్యంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కోర్స్ కోఆర్డినేటర్ మరియు స్థానిక రాజకీయ విభాగం కన్వీనర్ డా. జోసెఫ్ స్టీఫెన్, కో-కన్వీనర్లు డా. ఎం.నానిబాబు, డా.హరిబాబు, డా.గోపిలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశంలో ఎన్నికల సంఘం సాధించిన విజయాలు, దేశంలో ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్యం వర్ధిల్లిన తీరు. జోసెఫ్ స్టీఫెన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.హరిబాబు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ రకాల ప్రభుత్వాలు, ప్రజాస్వామ్యం, ఎన్నికలు తదితర అంశాలపై ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మాడబోయిన గోపి ఓటరు దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఆదిత్య మహిళా కళాశాల, కాకినాడ నగరం, ఎ.ఎస్.డి. మహిళా మహిళా కళాశాల, పిఆర్ కళాశాల, స్థానిక క్యాంపస్‌లోని విద్యార్థులకు వక్తృత్వం, డిబేట్, క్విజ్, స్లోగన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.శ్రీదేవి విద్యార్థులచే ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఎకనామిక్స్ కోర్స్ కోఆర్డినేటర్ డా.హారిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహ్మద్ నదీమ్, డా.అప్పారావు, డా.విజయశ్రీ, డా.ఉమారాజిత డా.మనోజ్ దేవా, రాధామాధవి, డా.పి. హేమలత, దుర్గాభవాని జూనియర్ అసిస్టెంట్ ఎం. లలితతోపాటు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్రంలో జె.ఆర్.ఎఫ్ సాధించిన జయదీప్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కాకినాడ క్యాంపస్ రాజనీతి శాస్త్రం మరియు ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగ విద్యార్థి ఆర్.బి. జయదీప్ యూజీసీ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రశాంతిశ్రీ, కోర్సు కోఆర్డినేటర్ డా. కె.జోసఫ్ స్టీఫెన్ విభాగాధ్యాపకులు డా.ఎం.నాని బాబు, డా.కె.హరిబాబు,డా.ఎం గోపి, నాన్ టీచింగ్ సిబ్బంది ఎం. లలిత విద్యార్థులు అభినందించారు.





# గడచిన కాలం

సెకనుగా పుట్టాను, నిమిషాలుగా ఎదిగాను, గంటలుగా
గడిచాను, నెలలుగా నిలిచాను, సంవత్సరకాలం పాటు
ఆయుష్షు పొందాను
నా సహచర్యంలో నీవు అనుకున్న లక్ష్యాలను
సాధించలేకపోవచ్చు
నాతో నీవు పంచుకున్న ఊహలకు ఊపిరి అందివ్వలేకపోవచ్చు
నా కాలంలో జరిగిన సంఘటనల వల్ల నువ్వు నిరుత్సాహపడి
ఉండవచ్చు,అవమానపడి ఉండవచ్చు
క్షణాలను యుగాలుగా తలుచుకొని ఆగిపోవద్దు
నాతో నువ్వు పడిన కష్టాలను,కన్నీళ్లను నాతోనే తీసుకెళ్తా
నా బాధను నేనే మోసుకువెళ్తా
గతం గురించి ఆలోచించకు, వర్తమానంలో బ్రతుకు,
భవిష్యత్తును బంగారంలా మలుచుకో
ఇకనైనా నువ్వు అనుకున్న లక్ష్యాలను సాధించుకుంటూ
ఉన్నతంగా జీవిస్తావని ఆశిస్తూ....
నీ 'గడచిన కాలం' స్నేహితుడు

**- బి.సుశాంత్ కుమార్**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in